# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది. 11.03.2021

# ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలి

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాకా మాటల్లో దేశీయత, చేతల్లో విదేశీయత కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఎఫ్‌డీఐకి బార్లా తెరిచి అంత్రిత పెట్టుబడికి అవకాశమిచ్చింది. దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్మడానికి పూనుకున్నది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా ప్రయివేటీకరిస్తామని మోడీ ప్రకటించారు. ఈ ఏడాది ప్రభుత్వరంగ సంస్థలను వంద ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్నట్టు ప్రకటించారు. కార్పొరేట్లకు లొంగి ప్రభుత్వరంగాన్ని పెట్టుబడిదారుల చేతిలో పెట్టేందుకు బీజేపీ చేస్తున్న ఈ దుశ్చర్యను కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

గత ముప్పై యేళ్ళుగా ఉక్కు ఉత్పత్తిలో విశాఖ స్టీల్ ప్లాంట్ అనేక మైలురాళ్ళు సాధించి ఏ బ్యాంకుకు బాకీలు ఎగ్గొట్టకుండా రు.40 వేల కోట్లకు పైగా పన్నులు కట్టి నడుస్తున్నది. ఇలాంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా ప్రయివేటీకరిస్తామని, కొనేవారు లేకపోతే మూసేస్తామని నిసిగ్గుగా ప్రకటించారు. కేంద్రం గనులు కేటాయిస్తే ఇది లాభాల్లో నడుస్తది. ఇది చేయకుండా ఆ సంస్థను తెగనమ్మడమంటే దేశానికి, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమే. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు తోడు బీపీసీఎల్‌ను కూడా అమ్మడానికి కేంద్రం వేగంగా పావులు కదుపుతున్నది. హైదరాబాదులోని మిధాని కూడా ఈ ఏడాది జాబితాలో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ విధంగా బీజేపీ పాలనలో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలన్నింటికీ ప్రయివేటీకరణ ప్రమాదం పొంచి ఉన్నది.

ప్రభుత్వరంగ సంస్థల వల్ల దేశం ఎంతో అభివృద్ధి చెందింది. బ్యాంకుల జాతీయీకరణతో దేశ అభివృద్ధికి అవకాశమేర్పడింది. ప్రయివేటు గుత్తాధిపత్యాన్ని అదుపుచేసి ప్రజలను అడ్డగోలుగా దోచుకోకుండా ఉండేది. కానీ మోడీ అధికారంలోకొచ్చాక ఎఫ్‌డీఐకి బార్ల తెరిచి అంత్రిత పెట్టుబడికి అవకాశం కల్పించి 70 ఏళ్లుగా ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థలనన్నింటినీ వందశాతం అమ్ముతామని మోడీ ప్రకటించారు. ఇది దేశాన్ని పెట్టుబడిదారుల చేతిలో పెట్టే కుటిలబుద్ధి తప్ప మరొకటి కాదు. ప్రయివేటీకరణ మంత్రం జపిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను ఆదాని, అంబానీలకిచ్చి పాలనా వ్యవస్థనంతా మోడీ, అమిత్‌షా తమ ఆధీనంలోకి తీసుకుని అప్రజాస్వామిక పాలన సాగించాలని చూస్తున్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అధిక ధరలు, ఆర్థికమాంద్యం, జీడీపీ పడిపోవడంలాంటివేవీ మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు, ఆంధ్ర ప్రజలు, ప్రతిపక్షాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్రం దున్నపోతుమీద వానపడ్డట్టుగా వ్యవహరిస్తున్నది. పైగా ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటీకరణను చేసి తీరుతామని ప్రకటిస్తున్నది. ఎన్నో ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌తో పాటు, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి

.